
ఆనందంగా జీవిద్దాం!
మోహన్ పబ్లికేషన్స్

# ఆనందంగా జీవిద్దాం !..

రచన :

**మైత్రేయ**



ప్రకాశకులు :

☎ 246 2565

**మోహన్ పబ్లికేషన్స్**

అజంతా హోటల్ ఎదురుగా

కోటగుమ్మం, రాజమండ్రి -1

కాపీరైట్

2015

వెల : 81-00

# ఆనందంగా జీవిద్దాం !..

రచయిత
**మైత్రేయ**
(శ్రీగురుపాదక్షేత్ర)
ఫ్లాట్ నెం. 101 లక్ష్మీరెసిడెన్స్
మారుతీనగర్, మౌలాలి హైదరాబాద్
సెల్ : 9440205180, 9885138117
ఫోన్ : (040) 2713425

మొదటి ముద్రణ : మార్చి 1993
రెండవ ముద్ర ణ: ఏప్రియల్ 2006

సర్వ హక్కులు ప్రకాశకులవి

ముఖచిత్రణ :
**మహేశ్వర ఆఫ్‌సెట్,**
రాజమండ్రి.

ప్రకాశకులు :
**మోహన్ పబ్లికేషన్స్**
**అజంతా హోటల్ ఎదురుగా, కోటగుమ్మం,**
**రాజమండ్రి - 533 101.**

# ఆనందంగా చదువుకోవడానికి ఇందులో


| | | |
|---|---|---|
| | అభిప్రాయం - శ్రీ మోపిదేవి కృష్ణస్వామిగారు | 6 |
| | ముందుమాట (రచయిత) | 8 |
| 1. | నిజంగా మీకు ఆనందం కావాలా? | 14 |
| 2. | అతివద్దు | 18 |
| 3. | సత్యం శివం సుందరం | 21 |
| 4. | ఆనందం పంచే కళ | 26 |
| 5. | మీకేం కావాలి? | 30 |
| 6. | నీ కెందుకు? | 33 |
| 7. | తర్కాతీతం | 40 |
| 8. | ప్రశ్నలడగడం మానండి | 43 |
| 9. | సరిగా ఆలోచించడం - సరిగా మాట్లాడటం | 45 |
| 10. | సాధారణులుగా ఉండండి | 51 |
| 11. | ఇదికూడా జరిగిపోతుంది | 56 |
| 12. | స్వీకరించండి వృద్ధులకు | 60 |
| 13. | ఆగిపోకండి | 64 |
| 14. | నువ్వు నువ్వే | 69 |
| 15. | నా నాలుగు రూపాయలు | 71 |
| 16. | మీ అందమైన సమస్యలు | 73 |
| 17. | ఊహలలో తేలిపోకండి | 76 |
| 18. | కారణ దృష్టి | 82 |
| 19. | నా కర్థం కావు | 86 |
| 20. | స్త్రీల సమస్యలు | 89 |
| 21. | అన్నీట్యూన్స్ అయినయ్యా? | 91 |
| 22. | అన్నీ సరిగ్గా చేద్దామనుకోకు | 93 |
| 23. | నువ్వే మొయ్యి | 95 |
| 24. | ప్రకృతి ఒడిలో | 97 |

25. యూజ్ అండ్ త్రో వద్దు 99

26. ఏడవండి 101

27. అందరికీ ఒకే కొలత 103

28. జ్ఞానమా, అజ్ఞానమా? 106

29. పట్టుకు వెళ్ళాడకండి 109

30. రస్సెల్ చెప్పిన రసమార్గం 111

A. అసౌఖ్యం జనించడానికి కారణాలు 111

1. భావాత్మక పోటీ

2. ఇతరులతో పోటీ

3. విసుగు ఉద్రేకం

4. అలసట

5. అసూయ

6.పాపం అనే తలపు

7. ఇతరులు బాధిస్తారనే వెఱ్ఱి

8. ప్రజాభిప్రాయాన్ని గూర్చిన భయం

B. ఆనందానికి మార్గం 127

1. ఉత్సాహం

2. ప్రీతి

3. కుటుంబం

4. పనిచేయడం

5. స్వార్థంలేని అభిరుచులు

6. ప్రయత్నము – విరామము

31. చివరి సహాయం (Last Aid) 143

32. ఇదంతా పచ్చిమోసం 147

చివరిమాట 150

# మైత్రీమాధుర్యం

లోక శ్రేయస్సును సాధిస్తూ వస్తున్న ఆధునికులలో నా హృదయాన్ని బాగా చూరగొన్నవారు ఇద్దరు. ఒకరు లక్ష్మణ యతీంద్రులు, మరొకరు మైత్రేయ.

ఈ పెద్దలిరువురూ కూడ భేషజాలు ఎరుగనివారు. పసివారివలె ప్రవర్తించ గలిగినవారు. స్నేహానికి ప్రాణమివ్వగలిగినవారు. సాధకులను దేవుని రూపులుగా చూడగలిగినవారు.

గురుశిష్యులనగానే విశ్వామిత్ర, రామచంద్రులు మనకు గుర్తుకు వస్తారు. గురువైన విశ్వామిత్రుడు, శిష్యుడయిన శ్రీరామచంద్రునికి సుప్రభాతం పలికాడు కౌసల్యా సుప్రజా రామా అంటూ! అలా సాధకుని హృదయగతమయిన దైవానికి సుప్రభాతం పలుక గలిగినవాడు గురువు. అలాంటి మేలుకొలుపుకై గురువు వెంట సర్వసమర్పణ బుద్ధితో నడవగలిగినవాడు శిష్యుడు. ఈ విధమయిన గురు శిష్య సంబంధాన్ని ఈ పెద్దల సన్నిధిలో మనం చూడగలం. చూసి పరవశించ గలం.

విశ్వామిత్రుడు అన్నప్పుడు విశ్వానికి మిత్రుడు అని అర్థం. విశ్వంతో మైత్రిని నెరిపి దానిని దేవుని రాజ్యంగా నిలువగలిగిన వాడని అర్థం. అలాంటి మైత్రిని ఉపాసిస్తు న్నారు వీరు. మైత్రేయగా పిలువబడటానికి ముచ్చట పడు తున్నారు. మైత్రిలోని ముచ్చటే అటువంటిది. తోటివారు, వారెవరయినా సరే వారితో మైత్రిని నెరపగలిగినప్పుడే మనం ముచ్చటపడగలం. ఎక్కడయినా ముచ్చట పడలేక పోతున్నాము అంటే అక్కడ మనం మైత్రిని నెరపలేక పోతున్నామనే అర్థం.

జీవితంలో జీవిత సన్నివేశాలతో, తోటివారితో బంధుమిత్రులతో మైత్రిని నెరపడమెలాగో ఈ గ్రంథంలో వివరించాలి అని మైత్రేయ సంకల్పించారు. గ్రంథ మంతా మైత్రిలాగానే సాగింది. చదువరి ముందుగా రచయితకు మిత్రుడుగా రూపొందగలడు.

తపస్సంపన్నుడయిన ఒక స్నేహితుడు తనతో శ్రుతి కలిపి నడుస్తున్న ఒక స్నేహితుడికి నడక సాగిస్తూనే అలా అలా అనేక అంశాలను అలవోకగా వివరిస్తున్నట్లుగా కనిపిస్తుంది ఈ గ్రంథంలో.

ఇది స్నేహితుని భాషణ, స్నేహితునితో భాషణ, కనుక స్వేచ్ఛగా సాగుతుంది. మొహమాటపడట ముండదు. ఏమైనా అనుకుంటారని వెరవడ ముండదు. ఇలా చెప్పవచ్చునా అని ఆగిపోవడముండదు. స్నేహం పరిమితులకు అతీతమైనది వీరి రచన కూడా అంతే!

వీరి రచనలో సహజ సౌందర్యమున్నది. హాయిగా సాగే లక్షణమున్నది. ఆ హాయిలో ఒక తీయని తీపిదనమున్నది. ఇది ఒక దైవానుగ్రహ విశేషం. ఇందులోని విశేషాలన్నీ ఈ విశేషము నుండి జాలువారుతున్నవే!

మధ్యమధ్య మంచి కథలున్నవి. చదువరిని చదివించగల కథలివి! చారిత్రకముల యిన ఘట్టములున్నవి. ఇతిహాస లక్షణాలను వీరి నుండి సంతరించు కొన్న ఘట్టాలివి! చక్కని ఉదాహరణలున్నవి. నిరంతర సాధన నుండి చిలికి తీసి ఈవలకు అందిస్తున్న నవనీతపు ముద్దలవి! అర్థవంతమయిన అర్థవాదాలున్నవి. సత్యము మనకు బోధపడేటందుకై ఒకమహా దర్శనము నుండి రూపొందింప బడినవి.

నాకనిపిస్తున్నది కదా–మైత్రేయ నుండి వాటికవిగా వెలువడుతున్న ఈ కథలూ, గాథలు, ఉదాహరణలు, అర్థవాదములు వేటికవిగా ప్రత్యేక గ్రంథాల రూపాన్ని స్వీకరిస్తే బాగుంటుందని, ఎందువల్లనంటే వీరి కథలూ గాథలూ మొదలయినవన్నీ లలితమధురంగా ఉన్నాయి. వాటికి వేరుగా వివరణ అక్కరలేదు. వాటిని వాటిగానే వదిలేస్తే వాటిపని అవి చేసికోగలవు. వాటికా సత్తా ఉన్నది.

జ్ఞానవిజ్ఞానాల కలయికను మనమీ రచనలో చూడవచ్చు. ప్రాచ్య పాశ్చాత్య దర్శనాల సమ్మేళనాన్ని మనమీ గ్రంథాలలో దర్శించవచ్చు. ఇటీవలి కాలంలో వృద్ధిపొందుతూ వస్తున్న మనస్తత్వశాస్త్రం వీరిచేతిని అందుకొని భారతీయ తత్త్వ శాస్త్రాన్ని సమీపిస్తూ ఉన్నది. ఇది ఒక శుభపరిణామం. మనస్తత్త్వశాస్త్రానికి పరిపూర్ణత నందింపగలిగినది భారతీయ తత్త్వశాస్త్రం మాత్రమే!

భాగవత మార్గాన సాగిన ఈ రచన చదువరులకు ఆనందమయ జీవితాలను అందించుగాక! ఈ సుకృతిని జగతికి అందిస్తున్న మైత్రేయకు అభినందనములు! ప్రేమతో అందుకొంటున్న సహృదయులకు అభినందనలు.

సూత్రధారి పలుకులివి! ఇక రంగ ప్రవేశం చేయండి!

విజయవాడ **మోపిదేవి కృష్ణస్వామి**
19-1-93

**కొద్దిపాటి సునిశిత హాస్యం, గంభీర వాతావరణాన్ని తేలిక పరిచినట్లుగా మరొకటి సహాకరించదు. హాస్యంతో ఒక్కోసారి మన ఆదర్శాలను ఆటపట్టించడం కూడా మంచిదే. హాస్యం ముందు మన ఆడంబరత్వం కూడా చెల్లని రూపాయిగానే కనబడుతుంది. – ఆల్టస్ హాక్సిలీ.**

**నవ్వవు జంతువుల్, నరుడు నవ్వును**
**నవ్వులు చిత్తవృత్తికిన్ దివ్వెలు – గుఱ్ఱం జాషువా**

**నీవు శోకిస్తే నువ్వొక్కడవే శోకిస్తావు**
**నీవు నవ్వితే నీతోపాటు అందరూ నవ్వుతారు -బీర్బల్**



## ముందుమాట

నేను తాత్వికుడిగాను, కోరికలకు అతీతంగా ఎదిగిన మహాత్ముడిని కాను, అలా అని శారీరిక సుఖాలే సర్వస్వమనే భౌతికవాదినీకాను. దేవుడి భజనచేయి అన్నీసరిపోతాయనే మతఛాందసుడినికాను, అసలు దేవుడే లేడు పొమ్మనే నాస్తికుడినీకాను. ప్రతిదాన్ని హేతుబద్ధంగా ఆలోచించగల హేతువాదినీకాను. తార్కికుణ్ణీకాను, ఉన్న ప్రపంచాన్ని కాదని ఊహలలో తేలిపోయే కవినికూడా కాదు.

ఇవన్నీ మనిషికి అవసరం. కాని వీటికోసం మనిషిని బలిపెట్టలేము. కష్టపడి కాపీ కొట్టి పదవతరగతి పాసైననాకు విద్వత్తు కూడా లేదు. కానిపై దర్శనాలు, శాస్త్రాలు, తత్వాలు కొంతలో కొంత అధ్యయనం చేశాను. సాధన పేరుతో కొంత ధ్యానం చేశాను. అన్నిటికన్నా ముఖ్యమైన విషయం ఏమిటంటే వీటన్నింటినీ నేను జీవితం నుండి వేరుగా చూడలేదు. అందువల్ల అన్ని తత్వాలు, శాస్త్రాల లోని విషయాలు ఏవైనా, మానవత్వమున్న మానవుడిగా జీవించడానికి ఉపయోగపడే విషయాలేవైతే చెబుతున్నాయో వాటినన్నింటినీ జీవితంలో ఉపయోగించి చూశాను. నా జీవితంలో ఉపయోగపడ్డవి మాత్రమే ఉంచుకొని తక్కిన వాటిని విడిచి పెట్టాను. కనుక ఇవన్నీ కేవలం పుస్తకాలుగా కాక నా అనుభవంగా కూడా పరిణమించింది.

Experience is a comb which a man gets when he becomes Bald
-EMERSON

అనుభవమనేది దువ్వెన, జుట్టూడాకగాని అది లభించదు" అంటాడు ఎమర్సన్. నాకు మాత్రం ఇంకా కొంత జుట్టు ఉండగానే ఆ దువ్వెన లభించింది. ఆనందంగా దానితో దువ్వుకుంటున్నాను. అయితే ఇంకా దట్టంగా చిక్కగా జుట్టున్న వాళ్ళు అనేకమంది కనిపిస్తున్నారు నాకు. అయితే వాళ్ళదగ్గర ఈ దువ్వెన లేక వాళ్ళజుట్టు చిక్కుపడుతూ ఉండటం (వాళ్ళే చిక్కులలో పడుతూ ఉన్నారనుకోండి) కనిపించింది. అందుకే వీళ్లైనంతమందికి నా దువ్వెన అందించాలని నేను

ప్రయత్నిస్తున్నాను. నేను తృప్తిగా, సంతోషంగా, ఆనందంగా నవ్వుతూ జీవితాన్ని జీవించాలని కోరుకునే మానవత్వమున్న ఒక మనిషిని, నా జీవితంలో ఎదుర్కున్న సంఘటనలతో పాటు, ఇతరుల జీవితాలలో చూసిన విషయాలు, శాస్త్ర అధ్యయనం మొదలైన వాటినన్నింటినీ నా అనుభవంగా మార్చుకున్నాను. అప్పుడు నాకు జీవితం అంతా ఏ ఒక్క శాస్త్ర అవగాహనలోనూ ఇమడదని అర్థమైంది. అన్ని శాస్త్రాలు అసమగ్రంగానే కనిపించాయి. జీవిత అధ్యయనంలో ఒక శాస్త్రం ఆగిపోయిన చోటునుండి మరొకటి ప్రారంభమౌతోంది. భౌతికవాదులు, కమ్యూనిష్టులు శరీరాన్ని మించిన సత్యమేలేదు. అందరికీ తిండి, బట్ట, ఇల్లు సమానంగా లభించాలి అని ఆగిపోయారు. వీరు డార్విన్ అనుయాయులు. భూమి మీద మొదట ఏమీలేవని క్రమంగా గాలి, నీరు ఏర్పడ్డాయని, నీటి అడుగున ఏకకణ జీవి ఆవిర్భవించిందని, కొన్ని కోట్ల సంవత్సరాల వరకు కొనసాగిన సృష్టి ఆ ఏకకణజీవిక్రమంగా ఎదగడం వల్లనేనని అన్నారు. అలా చివరికి కోతి వరకు వచ్చిన ఏకకణ జీవి క్రమంగా మనిషిగా పరిణతిచెందిం దన్నారు. మానవుడు సృష్టియొక్క పూర్ణవికాసం. ఇంతకన్నా వికాసం ఇంక సాధ్యం కాదు. మానవులంతా సమానమే అనే సిద్ధాంతం వినడానికి బాగానే ఉంది గాని పరిపూర్ణంగా లేదు. ఎవరి వ్యక్తిగతమైన శక్తిసామర్థ్యాలు, అవసరాలు వారివి. అందుకే మానవులంతా సమానులే అన్న సిద్ధాంతం కన్నా "IT MAY BE THAT MEN ARE NOT EQUAL IN ALL RESPECTS BUT THEY ARE EQUALLY MEN." అందరూ అన్నివిధాలా సమానులుకాకపోవచ్చు కానీ అందరూ సమానంగా మానవులే అన్న హ్యూగైట్ స్కెల్ సిద్ధాంతమే బాగుంది. అందరూ ఒకే పొడుగు ఉండరు. సమానత్వ సిద్ధాంతం ప్రకారం పొడుగ్గా ఉన్నవాళ్ళను కత్తిరించి పొట్టి వాళ్ళతో సమానం చేస్తాననడం ఏం సబబు? కేవలం కల్పనా మాత్రమై యదార్థ దూరమైన మార్క్సువాదం ప్రపంచంలో నిలవకుండా పోయింది. వీరు మనుషులను లెక్కబెట్టి వారికి సంఖ్యలు(Numbers) ఇచ్చారేగాని, వారు బ్రతికున్న మనుషులని వారికి మనసు ఉన్నదని ఆ మనసు యొక్క అవసరాలు కూడా ఉంటాయని ఒప్పుకోలేదు. అందుకే అది ఇక్కడ ఆగిపోయింది.

ఎన్ని మందులకూ నయంకాని రోగాలు కొన్ని కనిపించాయి. శారీరికంగా ఏ రోగము లేకపోయినా కొన్ని అంగాలు పని చేయకపోవడం డా॥ సిగ్మండ్ ఫ్రాయిడ్ దృష్టికి వచ్చింది. వీటికి జవాబు వెతకడంలో మేధావి అయిన ఆయన మనస్తత్వ శాస్త్రానికి పునాదులు వేశాడు. ఆ తరువాత ఆయన శిష్యులు “జంగ్” మొదలైనవారు ఈ మనస్తత్వ శాస్త్ర మహాసౌధాన్ని నిర్మించారు. వీరంతా సముద్రంలాంటి మనస్సులోకి దూకి దాని లోతుపాతులు తెలుసుకోవడానికి ప్రయత్నించారు. హిప్నటిజమ్‌లాంటి మానసిక శక్తులు వీరికి ఎంతో ఉపయోగ పడ్డాయి. మానవులందరి మధ్య పరస్పర అవగాహనను పెంపొందింప జేయడానికి, వారి సంబంధ బాంధవ్యాలను పునరుద్ధరింప చేయడానికి మనస్తత్వ శాస్త్రం దోహదం చేసింది. వ్యక్తుల మధ్య

సంబంధాలు సరియైన అవగాహనలో స్థిరమైతే కుటుంబ వ్యవస్థ పటిష్టమౌతుందని, దాని ద్వారా సమాజం స్థిరమౌతుందని ఇదే విశ్వశాంతికి మూలమని వారి భావన.

ఈ సిద్ధాంతం ఇంతవరకు బాగానే ఉంది కానీ ప్రతివీధికి ఇద్దరో ముగ్గురో మనస్తత్వవేత్తలు కనిపించే అమెరికాలాంటి దేశాలలోనే ఎక్కువగా మానసిక రోగాలు, రోగులు ఎందుకని కనిపిస్తున్నారు? ఆసైక్రియాట్రిస్టులు కొన్ని సంవత్స రాలుగా ఒక రోగిని విశ్లేషించినా ఆరోగికి ఎందుకని రోగం నిదానించడంలేదు?

డా॥ ఫ్రాయిడ్ బ్రతికుండగానే 1913 లో ఏర్పడ్డ మనస్తత్వవేత్తల సంఘం నుండి కార్ల్ గుస్తవ్ జంగ్ (CALR GUST JUNG), ఆల్ ఫ్రెడ్ అడ్లర్ (ALFREDADLER) ప్రభృతులు విడిపోయారు. వారికి ఫ్రాయిడ్ సిద్ధాంతాలతోనే విభేదాలు వచ్చాయి. ఇప్పుడు ఈ ముగ్గురి విశ్లేషణా విధానాలు వేరుగా ఉంటాయి. ఇంకా వీరందరిలోనూ విభేదాలున్నాయంటే, ఒక నిర్ధారిత సూత్రానికి రాలేదంటే మనస్సు యొక్క అసలు స్వరూపం ఇంకా ఎవరికీ తెలియలేదనే కదా అనుకోవాలి. కమ్యూనిస్టులు, హేతువాదులు, నాస్తికులు శరీరం వద్ద ఆగుతే, మనస్తత్వవేత్తలు మనస్సు దగ్గర ఆగిపోయారు.

ప్రతి విషయానికి ఒక పద్ధతి ఉండాలి. అందరూ ఒప్పుకునే కొలతలు కొన్ని ఉండాలి. లేకపోతే ఒకడికి అరకిలోనే కిలో అవుతుంది. ఇంకొకడికి రెండు మీటర్లుకూడా ఒక మీటరు కాదు. కనుక ప్రతిదానికి ఒక ప్రమాణం ఉండాలి. అలాగే ఆలోచనలకు కూడా ఒక పద్ధతి, ప్రమాణం కావాలి. లేదా తను చెప్పిందే సత్యం, వేదం అంటాడు ప్రతివాడు. ఈ అవసరాన్ని పూర్తి చేయడానికే తర్కశాస్త్రం ఆవిర్భవించింది. అయితే ఇది బాగా విజృంభించినపుడు గ్రీకు దేశంలో తలతిక్కగా మారింది. "నేనున్నాను గనుక ఆలోచిస్తున్నానా, ఆలోచించగలుగుతున్నాను కనుక ఉన్నట్లా?" ఇలా సాగాయి వారి వెట్టి తర్కాలు, వారంతా ఆలోచనల వద్ద తర్కాల వద్ద ఆగిపోయారు.

ఈ లోకమంతా అశాశ్వతమైంది, ఇందులో సుఖం లేశం మాత్రమైనా లేదు. ఈ సృష్టిని పట్టుకు వేళ్ళాడినంత వరకు ఎవరికైనా దుఃఖం తప్పదు. ఈ సృష్టికి కారణమైనది, శాశ్వతమైనది, మార్పులు లేనిది అయిన తత్వాన్ని అందుకోవడం వల్లే మనిషికి శాశ్వత ఆనందం లభించగలదు, అన్నది తత్వశాస్త్రం, ఉపనిషద్ దర్శనం. ఉపనిషద్ ఋషులెవ్వరూ శరీరాన్ని దూషిస్తూ కనపడరు వాళ్ళేనాడూ సన్యసించి సంసారం నుండి పారిపోయినట్లుగా కనిపించదు. ఈ జాడ్యం బుద్ధుడు, శంకరాచార్యుల కాలం నుండి మొదలయ్యింది. భౌతికవాదులు శరీర సుఖమే సర్వస్వమని అంటే వీళ్ళసలు శరీరాన్ని బాధించడం దాని అవసరాలు పూర్తిచేయక పోవడం మొదలు బెట్టారు. "మనస్సే మోక్షానికైనా బంధానికైనా కారణం" అని చెప్పే సాధువులు. మరి ఆ మనస్సు లోతేమిటి? మనస్తత్వశాస్త్రాన్ని అధ్యయనం

చేసి తెలుసుకుని దాని బంధంనుండి బైటపడదాం అని ప్రయత్నించ లేదు. ఉందోలేదో తెలియని ఏదో తత్వాన్ని అందుకునే ప్రయత్నంలో ఉన్నది జారవిడిచి ఎటూకాని చోట ఆగిపోయి వీరు కనిపిస్తున్నారు.

అందుకే వీటన్నిటి సమన్వయ సూత్రం మీకు ఇందులోని "సత్యం,శివం, సుందరం" అనే వ్యాసంలో కనిపిస్తుంది. తర్కాన్ని సరిగ్గా ఉపయోగించుకుంటే వచ్చే లాభమేమిటో మీకు "సరిగా ఆలోచించడం-సరిగ్గా మాట్లాడటం" లో కనిపిస్తుంది. మళ్ళీ తర్కంవల్ల వచ్చే ఇబ్బంది ఏమిటి? దాని పరిధి ఏమిటి, అదే సర్వస్వంగా భావిస్తే పడే బాధలు ఏమిటి అనే విషయం "తర్కాతీతం, ప్రశ్నలడగడం మానండి" అనే వ్యాసాలలో కనిపిస్తుంది. "ఇదికూడా జరిగి పోతుంది" లోతత్త్వ దర్శనం-నిరంతరం మార్పు చెందే సంసారం యొక్క స్వరూపం కనిపిస్తుంది. "నీకెందుకు"లో అతిగా ఇంకొకరి మీద మనసు పెట్టడం ఎంత జాడ్యమో అర్థమౌతుంది. "ఆనందం పంచే కళ"లో అసలు ఆనందానికి మూల స్రోతస్సు (Spring ధార) ఏమిటి దాన్ని ఉపయోగించుకోవడం ఎలా అనే విషయం కనిపిస్తుంది. "అతివద్దు" లో మళ్ళీ అన్నిటి సమన్వయం కనిపిస్తుంది.

**"రస్సెల్ చెప్పిన రసమార్గం"** ఈ అన్ని విశ్లేషణం యొక్క సమగ్ర స్వరూపం. అయితే బర్ట్రాండ్‌రస్సెల్ చెప్పిన మార్గంలో విషయాన్ని చెప్పానే గాని **"ఆనంద విజయం"** అనే ఆయన గ్రంథంలో ఆయన ఇచ్చిన విశ్లేషణను తీసుకోలేదు. ఆ విశ్లేషణ ఆదేశ కాలానుగుణ్యంగా ఉంది. నేను ఈ విశ్లేషణ ప్రస్తుత సమాజ పరిస్థితులు, సమస్యలు దృష్టిలో పెట్టుకొని వ్రాశాను.

అందరూ అన్నీ చదివి అనుభవించి తెలుసుకోలేరు అందుకు జీవితాలే సరిపోవు. కాకపోతే అధ్యాపకులుగానూ, ప్రచారకులుగానూ, సాధకులుగానూ ఉన్న వాళ్ళన్నా జీవితానికి ఉపయోగపడేవన్నీ అధ్యయనం చేయకపోతే వారి దృష్టి సీమితము సంకీర్ణము అవుతుంది. ఈ దృష్టి గల వారికి సత్యం సమగ్రంగా దర్శన మివ్వదు. అది లేకుండా వారి సంకీర్ణ దృష్టితో ఏర్పరచుకొన్న భావాలను ఇతరుల తలపై రుద్దినప్పుడు ఇబ్బందులు మొదలౌతాయి.

జార్జ్ 6, ఎలిజబెత్ రాణి (బ్రిటిష్) 1939లో టొరంటో నగరానికి వచ్చారు. వారు తమ ఆగమన సందర్భంగా, టొరంటో పట్టణంలోని అన్ని హాస్పిటల్స్‌లోని రోగులందరికీ ఒక్కొక్క తెల్ల గులాబి మొగ్గలను పంపారు. శారీరిక బాధలలో ఉన్న రోగులకు అది ఎంతో ఆనందాన్ని కలుగచేసింది.

చాలా సంవత్సరాల తరువాత "లొట్టాడెంసీ" అనే ఆవిడ పట్టణ పొలిమేరలలో నివసిస్తున్న తన కొడుకు, కోడలు, మనవరాలిని చూడటానికి ఒక టాక్సీలో బయలుదేరింది. ఆ టాక్సీ డ్రైవరు చాలా కోపంలో విసుగ్గా ఉన్నాడు. ఆ కోపంలో టాక్సీని 90 కి.మీ వేగంతో తన ఇష్టమొచ్చినట్లు నడపడం మొదలెట్టాడు. డెంసీ

అతడితో "కాస్త మెల్లిగా పోనియ్యి నాయనా! ఈ రోజు నా కొడుకుపుట్టినరోజు, వాడికొరకు కొన్ని బహుమతులు కొన్నాను, వాటిలో షర్బత్ సెట్టు ఉన్నది అది పగిలిపోగలదు. కాస్త జాగ్రత్త" అన్నది. ఆ డ్రైవరు మరికాస్త విసుగ్గా ముఖంపెట్టి "ఈరోజు నా పుట్టినరోజు కూడా, అయితే ఏం నాకు మాత్రం ఎవరూ బహుమతులు ఇవ్వరు" అన్నాడు.

ఆమె అతడిని తేరిపారచూసి, అతడి విసుగుకు కారణం కనుక్కున్నది. వాడికి ఈ ప్రపంచంలో నా అనే వాళ్ళెవరూ లేరు బాగా కష్టాలలో ఉన్నాడు. ఆవిడ అతడిని మరికాస్త జాగ్రత్తగా చూసి "నువ్వు దాదాపు నా కొడుకు వయస్సు లోనే ఉన్నావు ఏ సంవత్సరం పుట్టావు" అని అడిగింది. తన కొడుకు, వాడు ఇద్దరూ ఒకే సంవత్సరం, ఒకే రోజు పుట్టారని తెలిసింది. ఎక్కడ పుట్టావని అడు గుతే టొరంటో పట్టణంలోని సేంట్ మైకేల్ హాస్పిటల్‌లో నన్నాడు. ఆవిడ నవ్వుతూ "అయితే నేనూ మీ అమ్మ ఇద్దరం ఆ హాస్పిటల్‌లోనే నీకు, నా కొడుక్కూ ఒకే రోజు జన్మ నిచ్చాము. మరినీకు మీ అమ్మఆ రోజు జరిగిన గొప్ప విషయం ఎప్పుడూ చెప్పలేదా?" అన్నది.

వాడు బాధగా ముఖంపెట్టి "నేను పసిపిల్లవాడిగా ఉండగానే మా అమ్మ చచ్చిపోయింది" అన్నాడు. ఆమె వాడి తల నిమురుతూ "అయితే చెబుతా విను! ఆ రోజు ఇంగ్లాండ్ నుండి ఎలిజబెత్ రాణి తన భర్త పిల్లలతో ఈనగరం చూడటానికి వచ్చిన శుభ సందర్భంలో మా అందరికీ పూలు పంపించింది" అంది. ఆ తరువాత ఆ రోజు రోడ్ల మీద ఉన్న జనం గురించి, రోడ్లు అలంకరించబడిన విధానం మొదలైనవన్నీ వివరించింది. ఇంతలో వాళ్ళు ఆవిడకున్న బహుమతులలో ఒకటి అతడికిచ్చింది. అతడు గొంతు గద్గదం అవుతుండగా "అందుకేనా మా అమ్మ ఎప్పుడూ చదువుకునే బైబిల్ తీసి చూస్తే అందులో ఎండిపోయిన ఒక తెల్లటి గులాబి మొగ్గ కనిపించేది" అన్నాడు. అతడి కండ్లలో నీళ్ళు తిరుగుతున్నాయి. ఆవిడ అతడి చెయ్యి మెల్లిగా నొక్కి లోపలికి వెళ్ళి పోయింది.

ఈ ప్రపంచంలో నా అనేవాళ్ళు లేక, మంచి చెడు పట్టించుకునేవాళ్ళు లేక, ఎందుకు బ్రతుకుతున్నారో కూడా తెలియని స్థితిలో నిరంతరం బాధలలో కష్టాలలో గడుపుతూ బ్రతుకుతున్న వారున్నారు. వారికి ఒక తీయటిమాట, మెత్తటిస్పర్శ, కండ్లలో కరుణ అందించ గలుగుతే చాలు. ఆనందించ గలరు. ఈ ప్రేమ అందరిలో ఉన్నదే. ప్రత్యేకంగా దీనికొరకు ఏ శాస్త్రాలు చదవాల్సిన పనిలేదు. ఈ పుస్తకం చదివిన తరువాతైనా ఈ అతి సామాన్యమైన సత్యాన్ని గ్రహించగలుగుతే నా ఈ పుస్తకం సార్ధకమైనట్లే.

భూతపూర్వ అమెరికన్ ప్రెసిడెంట్ అబ్రహాంలింకన్ తన అలవాటు చొప్పున ఒకసారి ఒక పల్లెటూళ్ళో ఉపన్యాసం చెప్పడానికి వెళ్ళాడు. అది అయిపోగానే బొత్తిగా చదువురాని ఒక వ్యక్తి ఆయన దగ్గరికి వచ్చి "మిస్టర్ లింకన్! మీ ఉపన్యాసం చాలా బాగుంది కానీ కొన్ని పాయింట్లను నేనందుకోలేకపోయాను" అన్నాడు.

లింకన్ నవ్వుతూ "క్షమించండి, నా కుక్కకు కూడా ఇటువంటి ఇబ్బందే ఒకటి ఉంది. దాని కేపని లేనప్పుడు ఈగలను పట్టుకు చంపి వాటిని చప్పరిస్తూ ఉంటుంది. కానీ పాపం అది ఎంత ఎరిగినా దానికి కొన్ని ఈగలు అందవు" అన్నాడు.

నా పుస్తకంలోని అన్ని విషయాలు అందరికీ అందక పోవచ్చు, అర్థం కాకపోవచ్చు కానీ కొందరికి కొన్ని అర్థమైనా చాలు నా పుస్తకం సార్థకమైనట్లే.

ఈ గ్రంథం సమగ్రంగా ఉంది అనిగానీ, ఇది అధ్యయనం చేయడం వల్ల మీకు అన్నీ తెలుస్తాయని గాని నేననడంలేదు. ఇదినా అనుభవం. ఇందులో నా భావాలను అనుభవాలను మాటలలో పెట్టగలిగినంతవరకు పెట్టప్రయత్నిం చాను. దీన్ని మీరు ఎలా ఉపయోగించుకోవాలో "ఇదంతా పచ్చి మోసం" అనే నా చివరి వ్యాసంలో వివరించాను.

మీరు దీన్ని ఉపయోగించుకొని ఆనందాన్ని పొందగలుగుతే, సంతోషించే వారిలో నేను మొదటివాణ్ణి. మీరు దీన్ని ఉపయోగించుకోక పోయినా,ఇది వ్యర్థమని దూషించినా నేను బాధపడను.

ఎందుకంటే నా ఆనందానికి దీనికి నిమిత్తం లేదు. ఎలాగూ నేను నా ఆనందంలో నిలిచే ఉన్నాను.

**మైత్రేయ**

**శరీరంలో శ్రమ, మనస్సులో సంయమం,**
**బుద్ధిలో వివేకం, హృదయంలో అనురాగం,**
**అహంతలో అభిమాన శూన్యత**
**మనసు అందంగా మలుస్తాయి**

**సుదిన మేది చెప్పు ? సుముహూర్తంబేది**
**నవ్వి నట్టి క్షణమే నరవరేణ్యా!**
**నవ్వి నప్పుడు చెందు నరుడు జీవన్ముక్తి !**
**- శ్రీకాట్రగడ్డ విజయభాస్కరరావు**



## నిజంగా మీకు ఆనందం కావాలా?

> "Man support his misery, nourishes it, takes care that it does not leave him, because it is his only companion."

"నిజంగా మీకు ఆనందం కావాలా?" అనేది మీకొక పిచ్చి ప్రశ్నలా కనిపిస్తుంది. కానీ కాదు–ఎందుకంటే నిజంగా అంతా ఆనందాన్ని కోరుకోవడం లేదు. కొందరు ఆనందాన్ని కూడా కోరుకుంటున్నారు? అంటే.... "తాను మెత్తటి దిండ్ల మీద ఆనుకొని కాళ్ళు బారచాచుకొని పడుకొని గుండెల మీద వందరూపాయల నోట్ల కట్ట లెక్కబెడుతుండగా, ఆ గదిలో A.C నడుస్తూ ఉండగా, తన భార్య కాళ్ళు నొక్కుతూ ఉండగా–దేవుడు కూడా వస్తే కూర్చోండి" అంటారట.

దేవుడున్నాడో లేదో, ఆయన వస్తే మనుషులు ఎలా ఆదరిస్తారో నాకు తెలియదుకానీ, ఆనందాన్ని మాత్రం ఇలాగే ఆదరిస్తారు ప్రజలు. ఇండ్లు వాకిళ్ళు, పదవులు, భార్యాపిల్లలు, అన్నీ కావాలి వాటన్నింటితో బాటు ఆనందం కావాలి అనే వాళ్ళున్నారుగాని వీటి ఊసెత్తకుండా ఆనందం కావాలి అనేవారు మాత్రం నాకు కనబడటంలేదు. అయితే ఒక విషయం గుర్తుంచుకోండి? నేను ఆనందంతో పాటు ఇచ్చిన లిస్టులోని ఏవి మీరు కోరుకోకపోతే ఆనందం లభిస్తుంది అనడం లేదు. మాకు ఇవేవీ వద్దు ఆనందమే కావాలి అని మిమ్మల్ని అడగమనడంలేదు.

అయితే ఇంతకూ మీకు "నిజంగా ఆనందం కావాలా?"అయితే ఆనందంగా ఉండండి, అందుకు మధ్య నా బోడి పర్మిషన్ (అనుమతి) ఎందుకు?

"తుంగభద్ర స్నానానికి కొండుభొట్ల అనుజ్ఞ ఎందుకు" అన్నసామెత లాగుంది మీ వ్యవహారం

అని నేనంటుంటే ఆనందంగా జీవించడం మాకు రాదు కనుకనే మీపుస్తకం చదువుతున్నాం, వస్తే ఇక మీ పుస్తకం ఎందుకు? అనిమీరు అనవచ్చు.

నిజానికి ఆనందం పొందడానికి నిబంధనలు లేవు. అసలు మీరు ఎలా దుః ఖపడగలుగుతున్నారో నాకు తెలియడంలేదు. ఆనందమయ జీవితాన్ని (అసలు

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Anandamga+Jeeviddam**

* * *